మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 147
పేజీలు : 3

మంగళవారం 23 డిసెంబర్, 2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in


ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## కర్ల రాజేశ్ మృతిపై విచారణకు ఆదేశించిన మానవ హక్కుల కమిషన్

**టీ మీడియా, డిసెంబర్ 22, హైదరాబాద్ :**
పోలీస్ కస్టడీలో మృతి చెందిన కర్ల రాజేశ్ కేసుపై విచారణకు తెలంగాణ మానవ హక్కుంల కమిషన్ ఆదేశించింది. మృతుడి తల్లి కర్ల లలిత, మంద కృష్? మాదిగ, మాజీ ఎంపీ వెంకటేష్ నేత, ఇతర సామాజిక కార్యకర్తలు కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. కాగా, సూర్యాపేట జిల్లా కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో కర్ల రాజేష్‌ను అక్రమంగా నిర్బంధించి, థర్డ్ డిగ్రీ పద్ధతులతో హింసించారని, తప్పుడు క్రిమినల్ కేసులో ఇరికించి కుటుంబ సభ్యులను కలవనీయలేదని కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు.రాజేష్‌ను సబ్ జైలు నుంచి ప్రభుత్వ దవాఖానకు తరలించినప్పటికీ, కస్టడీలో జరిగిన తీవ్ర గాయాల కారణంగానే మృతి చెందాడని గమనించిన కమిషన్, ఈ ఘటనలో మానవ హక్కుల ఉల్లంఘనల తీవ్రత ఎక్కువగా ఉందని, దీంతో సమగ్ర విచారణ చేపట్టాలని ఈ మేరకు నిర?యం తీసుకున్నారు.



# బెల్ట్ షాపుల కట్టడికి
# హరియాణా మోడల్



- ప్రతి సీసాకు లిక్కర్ ఐడెంటిఫికేషన్ నెంబర్
- ఎక్సైజ్ శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

**టీ మీడియా,డిసెంబర్ 22,అమరావతి బ్యూరో :** రాష్ట్రంలో మద్యం విధానాన్ని వ్యాపారంలా చూడకుండా, ఆరోగ్యకరమైన వృద్ధి సాధించేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు. ఆదాయమే లక్ష్యంగా విధానాలు ఉండకూడదని, మద్యాన్ని కూడా ఒక ఉత్పత్తిలానే పరిగణించాలని స్పష్టం చేశారు. ప్రస్తుతం అనుసరిస్తున్న లాటరీ ద్వారా షాపుల కేటాయింపు, అప్లికేషన్ ఫీజు, లిక్కర్ ఐడెంటిఫికేషన్ నెంబర్, రిటైలర్ మార్జిన్ పెంపు తదితర అంశాలపై మరింత కసరత్తు చేయాలన్నారు.బార్ ఏఆర్‌ఈటీ మినహాయింపు ఇచ్చే విషయాన్ని పరిశీలించాలని సీఎం సూచించారు. అక్రమ మద్యాన్ని అరికట్టడం, బెల్టు షాపుల నియంత్రణ, డిజిటలైజేషన్, పర్యావరణ పరిరక్షణకు సంబంధించి సంస్కరణలు తీసుకురావాల్సిందిగా అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. సచివాలయంలో ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు కొల్లు రవీంద్ర, కొండపల్లి శ్రీనివాస్, ఉన్నతాధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. కొత్త ఎక్సైజ్ విధానాల అమలు, వాటి ప్రభావంపై సమీక్షలో సమగ్రంగా చర్చించారుఅనధికార విక్రయ కేంద్రాలుగా తయారైన బెల్ట్ షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. బెల్టు షాపులు పూర్తిస్థాయిలో కట్టడి చేయడానికి హరియాణాలో అనుసరించిన సబ్ లీజు విధానాన్ని అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. ప్రస్తుతం గ్రామీణ, దూర ప్రాంతాల్లో షాపులు లేకపోవడం వల్ల బెల్ట్ షాపుల సమస్య నెలకొందని అధికారులు చెప్పారు. అలాగే, పర్యావరణ పరిరక్షణలో భాగంగా మద్యం వినియోగం అనంతరం బాటిల్ తిరిగి ఇస్తే డీఆర్ఎస్ (డిపాజిట్ రిటర్న్ స్కీమ్) కింద నగదు ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నామని వెల్లడించారు.లిక్కర్ ఐడెంటిఫికేషన్ నెంబర్ : మద్యం విక్రయాల్లో డిజిటల్ చెల్లింపులు 34.9 శాతం పెరిగాయని, కొన్ని జిల్లాల్లో 40-47 శాతం వరకు డిజిటల్ లావాదేవీలు నమోదైనట్టు వివరించారు. అయితే నగదు వినియోగాన్ని తగ్గించి డిజిటల్ చెల్లింపులు జరిగేలా అందరిలో అవగాహన పెంచాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. రాష్ట్రంలో నకిలీ మద్యం, అవకతవకలకు ఆస్కారం లేకుండా ప్రతి మద్యం బాటిల్‌కు ప్రత్యేక లిన్ (లిక్కర్ ఐడెంటిఫికేషన్ నెంబర్) త్వరితగతిన తీసుకురావాలని, సాధారణ ప్రజలు కూడా సులభంగా గుర్తించేలా ఉండాలన్నారు.లిన్‌లో బ్రాండ్, బ్యాచ్, లైన్‌తో పాటు తయారైన తేదీ, గంటలు, నిమిషాలు, సెకన్లు సహా వివరాలు ఉండాలన్నారు. లిన్‌తో ప్రస్తుతం అనుసరిస్తున్న హీల్ లోపాలను సరిచేయొచ్చని ముఖ్యమంత్రి చెప్పారు. అలాగే, జియో-ట్యాగింగ్ ద్వారా మద్యం సరఫరాలో పూర్తి పారదర్శకత వస్తుందని ట్రాకింగ్, షాపుల రేషనలైజేషన్‌పైనా దృష్టి పెట్టాలని సీఎం అన్నారు.

### రూ.7,041 కోట్ల ఎక్సైజ్ ఆదాయం

అక్టోబర్ 2024 నుంచి అక్టోబర్ 2025 వరకు రూ.8,000 కోట్లు ఎక్సైజ్ ఆదాయం లక్ష్యం పెట్టుకోగా, రూ.7,041 కోట్లు ఆదాయం వచ్చినట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. 2025%-%26 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1 నుంచి డిసెంబర్ 17 వరకు మద్యం విక్రయాల్లో 4.52 శాతం పెరుగుదల కనిపించిందని, ఐఎంఎఫ్ఎల్ (ఇండియన్ మేడ్ ఫారిన్ లిక్కర్) విక్రయాలు 19.08 శాతం, బీర్ విక్రయాలు 94.93 శాతం పెరిగాయని వెల్లడించారు. ఈ డిసెంబర్ 18 నుంచి వచ్చే ఏడాది మార్చి నాటికి రూ.8,422 కోట్ల ఆదాయం వస్తుందని అంచనా వేసినట్టు తెలిపారు. మొత్తంగా ఈ ఆర్థిక సంవత్సరంలో 3 శాతం పెరుగుదల చూపిస్తామని వెల్లడించారు.అంతర్జాతీయ బ్రాండ్‌లు తీసుకురావడం, నాణ్యమైన మద్యం అందుబాటు ధరకు అందివ్వడంతో ఐఎంఎఫ్ఎల్, బీర్ విక్రయాల్లో ఆంధ్రప్రదేశ్ దక్షిణ భారతదేశంలోనే అత్యధిక వృద్ధి కనబరిచిందని అధికారులు తెలిపారు. అయితే తెలంగాణ కన్నా ఆంధ్రప్రదేశ్‌లో తలసరి మద్యం వినియోగం తక్కువ ఉందని తెలంగాణలో తలసరి 4.74 లీటర్లు మద్యం వినియోగిస్తుంటే, ఏపీలో తలసరి వినియోగం 2.77 లీటర్లుగా ఉందని అన్నారు.



## తెరపైకి నీటి సంఘాలు

- పునరుద్ధరణకు మార్గదర్శకాలు
- మంత్రివర్గ సమావేశంలో చర్చ

**టి మీడియా, డిసెంబర్ 22, హైదరాబాద్ బ్యూరో :**
సాగునీటి సంఘాలను పునరు ద్ధరించేందుకు సర్కార్ కసరత్తు చేస్తోంది. చెరువులు, కాల్వల మరమ్మతులు, నీటి విడుదల వంటివి నీటి సంఘాల పర్యవేక్షణలో ఉండాలని ప్రభుత్వం భావిస్తోంది. అత్యవసర సమయంలో మరమ్మతులు చేయించడంతో పాటు రైతులను చెరువులు, కుంటల నష్టాల నుంచి ఆదుకోకు న్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో చెరువులు, నీటి కాల్వల మరమ్మతులు వంటి పనులు సంఘాలు పరిధిలోనే జరిగేవి.

చెరువులు, కాలువల కింద కింద భూములు ఉన్న రైతులకు ఓటు హక్కు ఉండేది. నీటి సం ఘాలకు ఎన్నికలు నిర్వహించి చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లను ఎన్నుకునే వారు. అయితే, రాష్ట్ర విభజన తర్వాత నీటి సం ఘాలు నిరాదరణకు గురయ్యాయి. మా రుతున్న పరిణామాలు, పెరిగిన నీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని మళ్లీ నీటి సంఘాలను పునరుద్ధరించాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర?యం తీసుకున్నట్లు తెలుస్తోంది.త్వరలో జరిగే మంత్రివర్గ సమావే శంలో వీటిపై చర్చించి కీలక నిర?యం తీసుకునే అవకాశం ఉంది. మొదటగా చెరువులు, కాలువల కింద సంఘాలు ఏర్పాటు చేసి, ఆ తర్వాత భారీ ప్రాజెక్టుల విస్తరించాలనే యోచనలో ఉన్నట్లుగా తెలుస్తోంది. అందుకు విధి విధానాలను ఖరారు చేస్తూ.. త్వరలోనే మార్గదర్శకాలు విడుదలవుతాయని సంబంధిత అధికారులు చెబుతున్నారు.

సాగునీటి ఇబ్బందులు తప్పుతాయని

రైతుకు వర్షం, సాగునీరే జీవనాధా రం. పంట కోతకొచ్చే సమయంలో నీరు అందకపోవడం, లేదా అధిక వర్షాలు పడటం వల్ల రైతుల పంటలు మొత్తం దెబ్బతినడంతో తీవ్ర నష్టం జరుగుతుంది. సరైన పద్ధతిలో నీటి వినియోగం లేకపోవడంతో పంట పొలాలకు సాగునీరు అందడం లేదు. ఇలాంటి విపత్కర పరిస్థితులకు పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. పంటకు అవసరమయ్యేంత నీరు అందుబాటులో ఉండి, సమర్థవంతంగా వినియోగిస్తే అధిక దిగుబడులు వచ్చే అవకాశం ఉంటుంది.ఈ విధానం పునరుద్ధరిస్తే గ్రామీణ ఆర్థిక వ్యవస్థతో పాటు రాష్ట్ర, దేశ ఆర్థిక వ్యవస్థ మెరుగుపడుతుంది. గ్రామాల్లో చెరువుల, కుంటలే ప్రధాన నీటి వనరులు కావడంతో.. వాటితో నిర్వణపై తగిన చర్యలు తీసుకోవడం వల్ల సాగునీటికి ఇబ్బందులు తప్పుతాయని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది.

### చెరువుల నుంచి క్రమేణ..

దీంతో సాగునీటి సంఘాలు ఏర్పాటు చేస్తే గ్రామాల్లో రైతులకు ఎంతో వెసులుబాటు, నీటిపై హక్కులు అందుబాటులోకి వస్తాయని చెబుతున్నారు. మొదటగా చెరువులతో ప్రారంభించి క్రమంగా పెద్ద ప్రాజెక్టులకు విస్తరించే ఆలోచనతో ఉన్నారు. ప్రతి సంఘానికి లష్కర్లను సిబ్బందిగా, నీటి పారుదల శాఖకు సంబంధించిన అధికారి కన్వీనర్‌గా నియమించనున్నారు. సాగునీటి సంఘాల ఏర్పాటు ద్వారా నీటి పారుదల శాఖకు సహకారం అందడంతో పాటు చెరువులు, కాల్వల నిర్వహణలో రైతులకు ప్రత్యక్షంగా భాగస్వామ్యం ఉంటుంది.చిన్న నీటి వనరుల సంరక్షణకు వినియోగదారుల సంఘాలు పని చేయడమే కాకుండా క్రమం తప్పకుండా నిర్వహణ, మరమ్మతుల వంటి విషయాల్లో స్పందన లభిస్తుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తీసుకొచ్చిన చట్టం ఆధారంగా 1000 ఎకరాలకు పైగా ఉన్న ప్రధాన చెరువులకు 2006లో ఎన్నికల ద్వారా సాగునీటి వినియోగదారుల సంఘాలను ఏర్పాటు చేశారు. చెరువుల, కుంటల కింద ఉన్న రైతులను ఆయా సంఘాలకు సభ్యులుగా నియమించి ..సాగునీటి పంపిణీ, చెరువులు, కాల్వల నిర్వహణ బాధ్యతలన్నీ ఎన్నికైన సభ్యులే చూసుకునేవారు. 2008 వరకు ఉమ్మడి రాష్ట్రంలో మొత్తం 10,748 సాగునీటి వినియోగదారుల సంఘాలు ఉండేవి. అందులో 43 శాతం తెలంగాణలో ఉన్నాయి. నాడు రైతుల నుంచి ఈ వ్యవస్థపై మంచి స్పందన లభించింది. రాష్ట్రం ఆవిరావేం తర్వాత ఈ సంఘాలను రద్దయ్యా యి. ఇప్పుడు మళ్లీ సాగునీటి సంఘాలు ఏర్పాటైతే.. సాగునీటి సమస్యలకు స్థానికంగానే పరిష్కార మార్గం దొరుకుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతుంది.

# విధ్వంసం అనేది విపత్తు లాంటిది

## మోదీ సర్కార్‌పై సోనియా గాంధీ విమర్శలు



**టి మీడియా, డిసెంబర్ 22, ఢిల్లీ బ్యూరో :**
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని(ఎంజీఎన్?ఆర్‌ఈజీఏ) బలహీనపరుస్తూ మోదీ సర్కార్ తీసుకున్న చర్యలపై కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్?పర్సన్? సోనియా గాంధీ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ పథకం విధ్వంసం అనేది సమష్టి నైతిక వైఫల్యమే అన్నారు. విధ్వంసం అనేది గ్రామీణ భారతంలో ఉన్న కోట్లాది మంది ప్రజలకు విపత్తుగా పరణమిస్తుందన్నారు. అందరూ ఐక్యంగా నిలిచి ప్రతి ఒక్కరినీ రక్షించే హక్కులను కాపాడాలని పిలుపునిచ్చారు. 'ది బుల్డోజర్ డిమెలిషన్ అఫ్ ఎంజీఎన్?ఆర్?ఈజీఏ' పేరుతో ఓ ఆంగ్ల పత్రికకు రాసిన వ్యాసంలో ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.

'ఎంజీఎన్?ఆర్‌ఈజీఏ కేవలం సంక్షేమ పథకం కాదు. గ్రామీణ కుటుంబాలకు జీవనోపాధి భద్రత, గౌరవాన్ని కల్పించిన హక్కుల ఆధారిత చట్టం. ఎంజీఎన్?ఆర్‌ఈజీఏ అనేది మహాత్మా గాంధీకి ప్రజల సంక్షేమపై ఉన్న విజన్?ను ఆచరణలో పెట్టింది. ఇది రాజ్యాంగబద్ధమైన పని హక్కును అమలు చేసింది. ఈ పథకం నాశనం కావడం మన సమష్టి నైతిక వైఫల్యం. దీని ప్రభావం రానున్న సంవత్సరాల్లో కోట్లాది కార్మిక కుటుంబాలపై ఆర్థికంగా ప్రభావం పడుతుంది' అని సోనియా గాంధీ పేర్కొన్నారు.

**'హక్కుల రక్షణ కోసం ఐక్యం అవసరం'**

దేశంలో అనేక హక్కులు క్రమంగా బలహీనమవుతున్నాయని సోనియా గాంధీ ఆందోళన వ్యక్తం చేశారు. జాతీయ విద్యా విధానం-2020 ద్వారా దాదాపు లక్ష ప్రాథమిక పాఠశాలలు మూతపడ్డాయని తెలిపారు. దీనివల్ల విద్య హక్కు తీవ్రంగా దెబ్బతిందని పేర్కొన్నారు. అటవీ హక్కుల చట్టాన్ని కూడా ప్రభుత్వం నీరుగార్చిందని విమర్శించారు. 2022 అటవీ సంరక్షణ నిబంధనలతో గ్రామ సభ పాత్రను తొలగించారని అన్నారు. అటవీ భూముల మళ్లింపులో ప్రజల మాటకు విలువ లేకుండా చేశారని ఆరోపించారు. భూమి సేకరణ, పునరావాస చట్టాన్ని తీవ్రంగా బలహీనపరిచారని, జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్‌ను నిర్వీర్యం చేశారని ఆరోపించారు. వ్యవసాయ రంగంలో తీసుకొచ్చిన మూడు వ్యవసాయ చట్టాల ద్వారా కనీస మద్దతు ధర హక్కును రైతుల నుంచి దూరం చేయాలన్న ప్రయత్నం జరిగిందని ఆమె గుర్తుచేశారు. ఇక వారి తదుపరి లక్ష్యంగా జాతీయ ఆహార భద్రత చట్టం ఉండొచ్చు అని పేర్కొన్నారు. ఇక తర్వాత జాతీయ ఆహార భద్రత చట్టం కూడా లక్ష్యంగా మారే ప్రమాదం ఉందని సోనియా గాంధీ హెచ్చరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజల హక్కులను కాపాడేందుకు ఐక్యత అత్యవసరమని సోనియా గాంధీ పిలుపునిచ్చారు. మనందరినీ కాపాడే హక్కులను రక్షించేందుకు ఇప్పుడే ఏకం కావాలని పేర్కొన్నారు.

ఎంజీఎన్ఆర్‌ఈజీఏను మోదీ ప్రభుత్వం బుల్డోజర్‌తో తొక్కేసిందని ఇటీవల సోనియా గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ చట్టాన్ని రద్దు చేసి తీసుకొచ్చిన కొత్త బిల్లును ఆమె "బ్లాక్ లా"గా అభివరి?ంచారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్‌కు చెందిన లక్షలాది కార్యకర్తలు ఈ చట్టాన్ని ధిక్కరిస్తారని స్పష్టం చేస్తూ ఓ వీడియోను విడుదల చేశారు. ఎంజీఎన్?ఆర్‌ఈజీఏను బలహీనపరచడం ద్వారా కేంద్ర ప్రభుత్వం కోట్లాది రైతులు, కూలీలు, భూమిలేని పేదల ప్రయోజనాలపై దాడి చేసిందని అన్నారు.

**చట్టంగా వీబీ జీ రాం జీ బిల్లు**

ఇక ఆదివారమే ఉపాధి హామీ పథకం స్థానంలో మోదీ ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన వీబీ-జీ రాం జీ బిల్లు చట్టంగా మారింది. పార్లమెంటు ఉభయ సభల ఆమోదం పొందిన ఈ బిల్లుకు ఆదివారం రాష్ట్రపతి ఆమోద ముద్ర వేశారు. దీనిద్వారా ప్రతి ఏటా గ్రామీణ ప్రాంతాల్లోని కూలీలకు 125 పని దినాలకు హామీ లభిస్తుంది. వ్యవసాయ పనులకు కూలీల కొరత ఎదురుకాకుండా చూడటానికి విత్తనాలు, నూర్పిళ్లు ఎక్కువగా ఉండే 60 రోజులపాటు ఈ పథకాన్ని నిలిపేస్తారు. దీనికింద చేపట్టే పనుల ప్రణాళిక, పర్యవేక్షణ అంతా గ్రామ పంచాయతీల ద్వారానే జరుగుతుంది. ఇందులో ప్రధానంగా నాలుగు రకాల పనులకే వీలు కల్పిస్తారు.

## కేసీఆర్ స్టేట్స్‌మెన్‌లా మాట్లాడితే

### రేవంత్‌రెడ్డి స్ట్రీట్ రౌడీలా మాట్లాడారు

### బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు




**టీ మీడియా, డిసెంబర్ 22, హైదరాబాద్ బ్యూరో :**
కేసీఆర్ ఆదివారం ప్రెస్‌మీట్‌లో మాట్లాడిన మాటలపై రేవంత్ రెడ్డి చిట్‌చాట్‌లో స్పందించిన తీరును బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు తప్పుపట్టారు. తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన.. కేసీఆర్ ఒక స్టేట్స్‌మెన్‌లా మాట్లాడితే.. రేవంత్ రెడ్డి స్ట్రీట్ రౌడీలా మాట్లాడారని విమర్శించారు. ఓ గల్లీ రౌడీ మాటల్లా, ఓ గూండా మాటల్లా రేవంత్‌రెడ్డి మాటలు ఉన్నాయని విమర్శించారు.తెలంగాణకు ఒక నొక్కుపడనియ్యను అని కేసీఆర్ చాలా గొప్పగా మాట్లాడారని, ఆ మాటతో సీఎం రేవంత్‌రెడ్డికి, నీటిపారుదల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి వచ్చిన నొప్పి ఏమిటో అర్థం కావడం లేదని హరీశ్ రావు అన్నారు. తప్పు చేసింద్రు కాబట్టే వాళ్లకు నొప్పి కలుగుతున్నదని వ్యాఖ్యానించారు. ఉత్తమ్ కుమార్‌రెడ్డి నిన్న ఉత్తరకుమారుడిగా తేలిపోయారని ఎద్దేవా చేశారు. ఆసరా పింఛన్‌లను రూ.4 వేలకు పెంచుతామని ఎందుకు పెంచలేదని కేసీఆర్ ప్రశ్నించారని, దానికి మీరు ఎందుకు సమాధానం చెప్పలేదని ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీకి అపారమైన అనుభవం ఉన్నదని, నిధులు ఎలా సమీకరించాలో, ప్రజలకు ఎలా ఇవ్వాలో బాగా తెలుసని ఎన్నికల ముందు చెప్పింద్రు కదా.. ఇప్పుడు ఏమైంది మీ అనుభవం అని హరీశ్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. మీ అనుభవం అంతా దోపిడీలకు, కమిషన్‌లకు, వాటాలకు, లూటీలకే సరిపోయిందా..? అని ప్రశ్నించారు. 'బీఆర్ఎస్ హయాంలో ఆటో డ్రైవర్‌కు ఫోన్ చేస్తే యూరియా బస్తాలు తెచ్చి ఇంట్లో వేసి వెళ్లేవారని, ఇప్పుడు చెప్పులు లైన్‌లో పెట్టే పరిస్థితి వచ్చిందని, యాప్‌లు, మ్యాప్‌లతో రైతులను ఎందుకు గోసపెడుతున్నరు' అని కేసీఆర్ ప్రశ్నించారు. దానికి మీ సమాధానం ఏదీ అని హరీశ్‌రావు క్వశ్చన్ చేశారు.హైదరాబాద్ నగర శ్రేయస్సు కోసం తాము పార్మాసిటీ కోసం కేటాయించిన స్థలంలో ఇప్పుడు ఫ్యూచర్ సిటీ ఎందుకు అంటున్నారని కేసీఆర్ అడిగిన ప్రశ్నకు సీఎం నుంచి సమాధానం లేదని హరీశ్‌రావు మండిపడ్డారు. కేసీఆర్ రాష్ట్ర ప్రయోజనాల గురించి, హైదరాబాద్ శ్రేయస్సు గురించి మాట్లాడితే.. రేవంత్ రెడ్డి అంతా సొల్లు మాట్లాడారని విమర్శించారు. 'కేసీఆర్ హయాంలో ఆర్థిక అరాచకత్వం సాగింది' అన్న సీఎం రేవంత్ రెడ్డి మాటలపై కూడా మాజీ మంత్రి మండిపడ్డారు.

ఇటీవల జరిగిన గ్లోబల్ సమ్మిట్‌లో నువ్వు ఆహ్వానించిన ప్రముఖులే తెలంగాణ ఆర్థిక ప్రగతిని కొనియాడారని హరీశ్‌రావు గుర్తుచేశారు. బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్, ఆర్బీఐ గవర్నర్ సుబ్బారావు మాట్లాడిన మాటలను రేవంత్ రెడ్డి ఒకసారి వీడియో పెట్టుకుని చూడాలని సూచించారు. కొత్త రాష్ట్రమైనా తెలంగాణ అదుతేమైన ఆర్థిక ప్రగతిని సాధించిందని, మూడు రెట్ల జీఎస్‌డీపీని సాధించిందని, మూడు రెట్ల తలసరి ఆదాయం పెరిగిందని వారు కేసీఆర్ పాలనను మెచ్చుకున్న విషయాన్ని గుర్తుచేశారు.

## తెలంగాణలోనూ సర్

- 930 మంది ఓటర్లకు ఒక బీఎల్‌వో
- కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్



**టి మీడియా, డిసెంబర్ 22, హైదరాబాద్ బ్యూరో :**
త్వరలో తెలంగాణలోనూ ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను నిర్వహించనున్నట్లు కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్? కుమార్? తెలిపారు. ఎస్?ఐఆర్? జరగని అన్ని రాష్ట్రాల్లోనూ మూడో దశలో సర్వే ఉంటుందని ఆయన వెల్లడించారు. బిహార్?లో ఎస్ఐఆర్? విజయవంతమైందని, ప్రస్తుతం 12 రాష్ట్రాల్లో కొనసాగుతోందని చెప్పారు. బిహార్?లో జరిగిన ఎస్?ఐఆర్? ప్రక్రియ ప్రామాణికంగా తీసుకుని, తెలంగాణలోనూ బూత్? స్థాయి అధికారులు (బీఎల్?వోలు) సర్వేను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

**ఎలాంటి ఫిర్యాదులు లేకుండా**

హైదరాబాద్?లోని రవీంద్రభారతిలో ఆదివారం బీఎల్?వోలతో సీఈసీ జ్ఞానేశ్?కుమార్? సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా "దేశ ఎన్నికల వ్యవస్థకు బీఎల్?వోలే వెన్నెముక. మన దేశ ఎన్నికల వ్యవస్థ నిర్వహణను ప్రపంచం మొత్తం ఆసక్తిగా గమనిస్తోంది. బిహార్?లో ఎస్?ఐఆర్? సర్వేను బీఎల్?వోలు విజయవంతం చేసి, దేశానికి మార్గనిర్దేశం చేశారు. అక్కడ ఎస్?ఐఆర్ నిర్వహించిన తర్వాత 7.5 కోట్ల మందితో ఓటర్ల జాబితాను విడుదల చేశాం. అందుకు ఎలాంటి సమస్య రాలేదు. వాటిపై ఫిర్యాదు కూడా రాలేదు. అక్కడ ఎన్నికలు జరిగాక ఈవీఎంలు, వీవీప్యాట్లపై కూడా ఎలాంటి ఫిర్యాదు అందలేదు. రీపోలింగ్?, రీకౌంటింగ్? అవసరం రాలేదు" అని వివరించారు.తెలంగాణలో సగటున 930 మంది ఓటర్లకు ఒక బీఎల్?వో ఉంటారు. ఇప్పటికే ఎస్?ఐఆర్ చేసిన చోట్ల చనిపోయిన వారి పేర్లు, ఒక వ్యక్తికి రెండు ఓట్లు వంటివి కనిపించాయి. ఇలాంటివి తెలంగాణలోనూ ఉండవచ్చు. ఎస్?ఐఆర్? ద్వారా అలాంటి వాటిని సవరించాలి. దేశంలో రాజ్యాంగానికి అతి పెద్ద సైనికుడు బీఎల్?వోనే. ప్రస్తుతం దేశంలో ఎన్నికల కోసం 1.80 కోట్ల మంది సిబ్బంది పని చేస్తున్నారు. ఏడు దేశాల నుంచి 20 మంది ప్రతినిధులు వచ్చి బిహార్? ఎన్నికలను పరిశీలించారు" - జ్ఞానేశ్? కుమార్, సీఈసీతెలంగాణలోని అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలు, ఓటర్ల జాబితా, ఎన్నికల నిర్వహణ అధికారులు, సిబ్బందికి సంబంధించిన అంశాలను రాష్ట్ర చీఫ్? ఎలక్టోరల్ అధికారి సుదర్శన్? రెడ్డి వివరించారు. కార్యక్రమంలో సీనియర్ డిప్యూటీ సీఈసీ పవన్?కుమార్? శర్మ, అదనపు ఎన్నికల అధికారి వాసం వెంకటేశ్వర్లు, జీహెచ్?ఎంసీ కమిషనర్? ఆర్వీ కర?న్?, రంగారెడ్డి జిల్లా కలెక్టర్? నారాయణ రెడ్డి, రాష్ట్ర ఉప ఎన్నికల అధికారి హరిసింగ్? పాల్గొన్నారు.

**ఆధార్? కార్డు కేవలం ఐడెంటిటీ కార్డు కాదు**

ఈ సమావేశంలో బీఎల్?వోలు అడిగిన ప్రశ్నలకు సీఈసీ జ్ఞానేశ్? కుమార్ సమాధానాలిచ్చారు. పట్టణ ప్రాంతాల పోలింగ్? శాతం తక్కువగా ఉండటానికి స్థానిక ఓటర్ల నిరాసక్తతే ప్రధాన కారణమని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాల ఓటర్లు మాత్రం ఉత్సాహంగా క్యూలో నిలబడి ఓటు హక్కును వినియోగిస్తూ దేశానికి దారి చూపుతున్నారని కొనియాడారు. దేశంలో ఎన్నికలు పూర్తిగా చట్టప్రకారమే జరగుతున్నాయని స్పష్టం చేశారు.

**బీఎల్‌వోలకు రూ.6 వేల నుంచి రూ.12 వేలు**

ఎన్నికల నియమాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాల్సిందేనని అన్నారు. వలస ఓటర్లు ఏదైనా ఒక ప్రాంతంలో ఓటింగ్?ను కలిగి ఉండాలని చెప్పారు. బీఎల్?వోల గౌరవ వేతనం రూ.6 వేల నుంచి రూ.12 వేల వరకు పెంచామని తెలిపారు. ఆధార్? కార్డు అనేది కేవలం ఐడెంటిటీ కార్డు మాత్రమేనని, ఇది దేశ పౌరసత్వాన్ని, పుట్టిన తేదీని ధ్రువీకరించే కార్డు కాదని జ్ఞానేశ్?కుమార్ అన్నారు. ఓటరు నమోదులో ఆధార్? కార్డు ఒక ఆప్షన్? మాత్రమేనని సీఈసీ వివరించారు.

**65 లక్షల మంది పేర్లను తొలగింపు**

ఎలక్షన్ కమిషన్? బిహార్?లో ఇటీవల ఎస్?ఐఆర్ చేపట్టి ఒక ముసాయిదా జాబితాను విడుదల చేసింది. అందులో ఏకంగా 65 లక్షల మంది పేర్లను తొలగించినట్లు తెలిపింది. దీనిపై ప్రతిపక్షాల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ఓట్ల చోరీ జరిగిందని ఆరోపణలూ వచ్చాయి. అయితే దీనిపై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం మాత్రం తొలగించిన 65 లక్షల మంది ఓటర్ల జాబితాను ప్రచురించాలని ఈసీని ఆదేశించింది.

# ప్రేమ పెళ్లి చేసుకున్న కూతురు

## చంపిన తండ్రి

**టీ మీడియా, డిసెంబర్ 22, హుబ్బళ్లి :**
ఏడు నెలల గర్భిణీ అని కూడా చూడకుండా ఓ తండ్రి కిరాతకంగా ప్రవర్తించాడు. ప్రేమించి పెళ్లి చేసుకుందన్న కోపంతో, కన్నకూతురు అనే కనికరం లేకుండా నరికి చంపాడు. కరా?టకలోని హుబ్బళ్లి తాలూకా ఇనామ్‌వీరాపుర్ గ్రామంలో ఆదివారం జరిగిన పరువు హత్య ఆ రాష్ట్రంలో సంచలనం రేపింది. ఓ యువకుడిని పెళ్లి చేసుకుందన్న కారణంతో కన్నతండ్రే కూతురిని కడతేర్చాడు. ఈ దారుణ ఘటనలో మృతురాలి భర్త వివేకానంద ఇచ్చిన ఫిర్యాదు మేరకు ప్రధాన నిందితుడితో సహా మొత్తం 15 మందిపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

**అసలేం జరిగింది**

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మృతురాలి పేరు మాన్య పాటిల్ (20). ఆమె ఏడు నెలల గర్భవతిగా ఉంది. ఏడు నెలల క్రితం దళిత కుటుంబానికి చెందిన యువకుడు వివేకానంద దొడ్డమణిని ప్రేమ వివాహం చేసుకుంది. అయితే దీనిపై మాన్య తండ్రి ప్రకాశ్ గౌడ పాటిల్? ఆగ్రహంగా ఉన్నాడు. దీంతో మాన్యను హత్య చేసేందుకు స్కెచ్ వేశాడు. కుటుంబ సభ్యులైన గురుసిద్ధన గౌడ, అక్షయ గౌడల సహకారం తీసుకున్నాడు. ఆదివారం సాయంత్రం మారణాయుధాలతో వివేకానంద ఇంటిపై దాడి చేశారు. తీవ్రంగా గాయపడిన మాన్య ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు విడిచింది.



**ప్రేమ వివాహమే కారణం**

ఇనామ్‌వీరాపూర్ గ్రామానికి చెందిన వివేకానంద దొడ్డమణిని మాన్య ప్రేమించింది. మాన్య కుటుంబం అగ్రవరా?నికి చెందినది కావడంతో వారు ఈ పెళ్లిని తీవ్రంగా వ్యతిరేకించారు. అయితే, పోలీసుల సమక్షంలో రాజీ కుదిరిన తర్వాత ఇద్దరూ వివాహం చేసుకున్నారు. ప్రాణభయంతో ఈ జంట ఇన్నాళ్లు హావేరి జిల్లాలో నివసించింది. తర్వాత డిసెంబర్ 8వ తేదిన సొంత ఊరికి తిరిగి వచ్చారు. ఇది తెలిసిన మాన్య తండ్రి కోపంతో రగిలిపోయాడు.

**ట్రాక్టర్‌తో ఢీకొట్టి, ఇంటిపై దాడి**

మాన్యను చంపడానికి ముందు నిందితులు మరో ఘాతుకానికి ప్రయత్నించారు. గ్రామం బయట బైక్‌పై వెళ్తున్న వివేకానంద తండ్రిని, బంధువును ట్రాక్టర్‌తో ఢీకొట్టి చంపడానికి చూశారు. విషయం తెలిసి అక్కడికి వెళ్లిన వివేకానందను కూడా చంపడానికి వెంటపడ్డారు. అతను అక్కడ త్రుటిలో తప్పించుకున్నాడు. ఆ తర్వాత నిందితులు నేరుగా వివేకానంద ఇంటికి వెళ్లారు. అక్కడ ఉన్న సీసీ కెమెరాలను ధ్వంసం చేశారు. అనంతరం ఇంట్లోకి చొరబడి వివేకానంద తల్లి రేణుకపైనా, గర్భవతి అయిన మాన్యపైనా కత్తులతో విచక్షణారహితంగా దాడి చేశారు. అడ్డువచ్చిన వారిని అసభ్యపదజాలంతో దూషిస్తూ చంపుతామని బెదిరించారు. ఘటనలో తీవ్ర రక్తస్రావంతో ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా, చికిత్స అందేలోపే మాన్య చనిపోయింది.

**ముగ్గురు అరెస్ట్, ఎస్పీ స్పందన**

సమాచారం అందుకున్న ధార్వాడ్ జిల్లా ఎస్పీ గుంజన్ ఆర్య సిబ్బందితో కలిసి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. 'ఈ ఘటన సాయంత్రం 6 నుంచి 6.30 గంటల మధ్య జరిగింది. దీనిని ఇప్పుడే పరువు హత్య అని చెప్పలేం. మృతురాలి తండ్రి ప్రకాశ్ గౌడ పాటిల్ సహా ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దోషులను కఠినంగా శిక్షిస్తాం' అని ఎస్పీ తెలిపారు.

**న్యాయం కావాలి**

ఈ ఘటనపై వివేకానంద బంధువు బసవరాజ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. 'కాలేజీలో ఉన్నప్పుడే వాళ్లు ప్రేమించుకున్నారు. కులాలు వేరు కావడంతో మా ఇంట్లో వద్దన్నారు. పెళ్లి చేసుకోకపోతే చచ్చిపోతానని అమ్మాయి చెప్పడంతో పెళ్లి జరిగింది. ఇప్పుడు తండ్రే వచ్చి ఇలా చంపడం దారుణం. ఇది పక్కా పరువు హత్యే. నిందితులను కఠినంగా శిక్షించాలి' అని డిమాండ్ చేశారు.



## సర్పంచులు, వార్డు మెంబర్ల ప్రమాణ స్వీకారం

**టీ మీడియా,డిసెంబర్ 22:ఎండపల్లి:**
మండలంలోని 15 గ్రామాలకుగాను 14,గ్రామాలకు చెందిన నూతన సర్పంచులు మరియు వార్డు మెంబర్లు సోమవారం సంబంధిత అధికారుల పర్యవేక్షణలో ప్రమాణ స్వీకారం చేశారు. గెలుపొందిన ప్రజా ప్రతినిధులు భగవత్ సాక్షిగా తమ పదవీ బాధ్యతలను స్వీకరించారు.ప్రమాణ స్వీకారం చేసిన నూతన సర్పంచులు ఎండపల్లి, మారం సునీత జెలందర్ రెడ్డి, చర్లపల్లి పడిదంలావణ్యమొగిలి, కొండాపూర్ తాటిపత్రిరాజవ్వ,మారేడు పల్లిబాలసాని శారద, సూరారం,కోడిపల్లి కొమురమ్మ, ఉండెడ ఆవుల మమత తిరుపతి, గోడిషెల పేట కందికట్ల అమృత రాజేశం,కొత్తపేట జిరెడ్డి మహేందర్ రెడ్డి,ముంజంపల్లి సింగిరెడ్డి లింగారెడ్డి, పాతగూడూర్ కొంగల జగదీశ్వర్ రెడ్డి,పడకల్ బెద్దలప్రవీణ్,రాజారాంపల్లి సంఘ రమేష్,శానబండ గాధం భాస్కర్,అంబార్పేట్ దర్శనాల నరేష్,ఈ సందర్భంగా నూతన సర్పంచులకు,వార్డు సభ్యులకు గ్రామ ప్రజలు,పలువురు రాజకీయ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామాభివృద్ధి కోసం నిస్వార్థంగా కృషి చేయాలని వారు ఆకాంక్షించారు.







## ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిని నిలదీసిన మహిళలు

**టీ మీడియా, డిసెంబర్ 22, హనుమకొండ :**
ఇందిరమ్మ ఇల్లు, పింఛన్ రాలేదని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిని మహిళలు నిలదీశారు. సోమవారం గ్రేటర్ వరంగల్ 7వ డివిజన్‌లోని విజయ టాకీస్ వద్ద అభివృద్ధి పనుల శంకుస్థాపన చేసేందుకు ఎమ్మెల్యే, మేయర్ అక్కడికి వచ్చిన క్రమంలో ఎమ్మెల్యేను మహిళలు ప్రశ్నించారు. ఉన్నోళ్లకే ఇందిరమ్మ ఇల్లు, పింఛన్లు ఇస్తున్నారని, ఎన్నిసార్లు దరఖాస్తులు ఇచ్చినా బయట పడేస్తున్నారు తప్ప ఇస్తలేరని మహిళ నిలదీశారు. నీకు రాకపోతే వచ్చి దరఖాస్తు చేసుకోవాలని వేరేవాళ్ల గురించి నీకెందుకు అమ్మా.. ఇప్పుడు దరఖాస్తు ఇచ్చినవ్ కదా చూస్తానని ఎమ్మెల్యే సీరియస్ అయ్యారు. ఎన్నిసార్లు దరఖాస్తు చేసుకున్నా ఇందిరమ్మ ఇల్లు, పింఛన్ రావడంలేదని మహిళ వేడుకుంది.



**7వ డివిజన్‌లో ఫ్లెక్సీ చిచ్చు**

యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తోట పవన్ 7వ డివిజన్‌లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు చిచ్చు రేపుతున్నాయి. డివిజన్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలకు వచ్చినవారు వచ్చినవారందరూ ఒక్కసారిగా అవాక్కయ్యారు. పబ్లిక్ గార్డెన్‌లో, బయట, విజయటాకీస్ వద్ద భారీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. స్థానిక కార్పొరేటర్ వేముల శ్రీనివాస్ పార్టీ మారి కాంగ్రెస్‌లోకి వచ్చారని జంప్ జిలానీలకు ఈసారి కష్టమేనని అక్కడివారు చర్చించుకోవడం చర్చనీయాంశంగా మారింది. తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి మీనాక్షీ నటరాజన్ కూడా పార్టీ కోసం కష్టపడిన వారికే ప్రాధాన్యత ఇస్తారని పార్టీ మారిన వారికి కాదని, జైలుకు వెళ్లినవారు కాదని గుసగుసలు వినిపిస్తున్నాయి.

## ప్రమాణస్వీకారం రోజునే దళిత ఉప సర్పంచ్‌కు అవమానం

**టీ మీడియా ,డిసెంబర్ 22, పెబ్బేరు :**
పెబ్బేరు మండల పరిధిలోని రంగాపురం గ్రామంలోప్రమాణస్వీకారం రోజునే దళిత ఉప సర్పంచ్ కు సర్పంచ్ కుమారుడు మైక్ ఇవ్వకుండా అవమాన పరచిన సంఘటన వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం రంగాపురం గ్రామంలో చోటు చేసుకుంది వివరాల్లోకి వెళితే రంగాపురం గ్రామంలో మొన్న జరిగిన మూడో విడత స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మరియు బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి మధ్యన హెూరా హెూరి పోటీల్లో స్వల్ప ఓట్ల తేడాతో బీఆర్ఎస్ అభ్యర్థి హేమలత కృషా?రెడ్డి రెడ్డి గెలవగా 12మంది వార్డు సభ్యులకు 7మంది కాంగ్రెస్ పార్టీ బలపరచిన వార్డు సభ్యులు గెలవగా ముగ్గురు బీఆర్ఎస్ వార్డు సభ్యులు ఇద్దరు బీజేపీ వార్డు సభ్యులు గెలిచారు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల కోరం ఉండటంతో ఉన్నత చదువులు చదివిన దళిత కులానికి చెందిన పెద్దింటి నందీశ్వర్ ను ఉప సర్పంచ్ గా ఎన్నుకోవడం జరిగింది సోమవారం 22న ప్రమాణ స్వీకారానికి గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో సర్పంచ్ తో పాటు ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు పంచాయతీ కార్యదర్శి సర్పంచ్ తో పాటు ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులను వేదికపైకి పిలిచి మొదటగా సర్పంచ్ హేమలత రెడ్డితో ప్రమాణ స్వీకారం చేయించారు తర్వాత ఉప సర్పంచ్ పెద్దింటి నందీశ్వర్ ను ప్రమాణ స్వీకారం చేయిస్తుండగా సర్పంచ్ కుమారుడు మేము తెచ్చిన మైక్ తో ఉప సర్పంచ్ ప్రమాణ స్వీకారం చేయడానికి వీలు లేదని మైక్ గుంజుకోవడం జరిగింది మైక్ గుంజుకోవడంతో కుమారుడు ఒక దళిత ఉపసర్పంచ్ అని అవమానం చేసి పెత్తనం చెలాయిస్తే 5సంవత్సరాల పాలన ఇక ఎలా చేస్తారని తల్లి సర్పంచ్ గా ఉంటే కొడుకు పెత్తనం ఏంటని ఆది సరి కాదని అందరి వార్డు సభ్యులను గ్రామ ప్రజలను సమానంగా చూసుకోవాల్సిన బాధ్యత సర్పంచ్ హేమలత రెడ్డికి ఉందని గ్రామ ప్రజలు వ్యక్తం చేస్తున్నారు ఇకపై అలా జరగరాదని కోరారు.



గ్రామంలో వివాదం చోటు చేసుకుంది మహిళా సర్పంచ్ ఉండగా కొడుకు పెత్తనం చెలాయిస్తే మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్లు కల్పిస్తే సర్పంచ్ కొడుకు పెత్తనం ఏంటని దళిత ఉపసర్పంచ్ ని అవమాన పరచడంతో దళిత సంఘాలు తీవ్రంగా ఆరోపణలతో ఖండిస్తున్నారు మొదటి రోజే పెబ్బేరు మండలం రంగాపురం గ్రామంలో పాలకవర్గం ప్రమాణ స్వీకారం రోజున గ్రామ ప్రజల సమక్షంలో మహిళా రెడ్డి సర్పంచ్

## శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు

**టీ మీడియా ,డిసెంబర్ 22,పెబ్బేరు :**
ప్రతి ఏటా డిసెంబర్ 22న నిర్వహించే జాతీయ గణిత దినోత్సవం వేడుకలను పెబ్బేరులోని మాస్టర్ మైండ్స్ పాఠశాల యందు కరస్పాండెంట్ శ్రీమతి లావణ్య గారు మరియు డైరెక్టర్ ఈర్లదిన్నె రంగారెడ్డి గారు ఘనంగా ప్రారంభించారు గణిత మేధావి అయిన శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా జరుపుకునే ఈ వేడుకలలో విద్యార్థులందరూ రామానుజన్ నంబర్ 1729 ఆకారంలో కూర్చుని ఆయనకు ఘన నివాళి అర్పించారు. తదనంతరం గణితంలో ఫ్లెడ్జ్ గణిత ముగ్గులు గణిత శాస్త్రవేత్తల రూపంలో అనేకమంది చిన్నారుల ప్రదర్శనలు రకరకాల గణిత ప్రదర్శనలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి పాఠశాల కరస్పాండెంట్ శ్రీమతి లావణ్య రంగారెడ్డి గారు మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ జీవితం ప్రతి ఒక్క విద్యార్థికి ఆదర్శమని ఆయన చూపిన మార్గం మనందరికీ ఎంతో స్ఫూర్తిదాయకమని ప్రతి విద్యార్థి గణితం పట్ల భయాలను తొలగించుకుని బాగా సాధన చేసి భావితరాలకు విద్యార్థులందరూ ఒక రామానుజన్ లాగా గొప్ప సేవలు చేయాలని కొనియాడారు ఇట్టి ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థుల తల్లిదండ్రులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని జయప్రదం చేశార.






## శ్రీ వాణి హైస్కూల్ జాతీయ గణిత దినోత్సవం వేడుకలు

**టీ మీడియా, డిసెంబరు 22, ఆత్మకూరు :**
వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణంలోని శ్రీవాణి హైస్కూల్ లో నేడు జాతీయ గణిత దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు జాతీయ గణిత దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ లతా, గంగాధర్ ఉపాధ్యాయులు గణిత ఉపాధ్యాయులు సతీష్,విష్ణు? ఉపాధ్యాయులు తెలుగు తిరుమలేష్ వెంకటేష్ గౌడ్, నజీర్ , నోఫెల్, శుభాషిస్, సంతోషి శిరీష, స్వర?లత, రుచి, సంధ్య, చైతన్య తదితర ఉపాధ్యాయులు పాల్గొని శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన,ఉపన్యాస, క్విజ్ పోటీలు నిర్వహించి విద్యార్థులకు గణితంపై ఉండే ఆసక్తిని విద్యార్థుల ప్రతిభద్వారా గుర్తించి ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రియుడు పెళ్లికి నిరాకరించాడని బీటెక్ విద్యార్థిని ఆత్మహత్య

**టీ మీడియా, డిసెంబర్ 22, హైదరాబాద్ :**
ప్రియుడు పెళ్లికి నిరాకరించాడని బీటెక్ విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ విషాదకర సంఘటన మీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..ఎస్ఎస్ఆర్ నగర్‌లో నివాసముండే అశోక్ కుమార్, రూప దంపతుల కూతురు విహారిక (20) బీటెక్ మూడో సంవత్సరం చదువుతూ.. ఇంటి దగ్గరలో ఉండే కిశోర్ అనే యువకుడితో ప్రేమలో పడింది. అయితే పెళ్లి చేసుకుందామని యువతి అడగడంతో సదరు యువకుడు నిరాకరించాడు.దీంతో విహారిక ఈ నెల 16న ఇంటి నుంచి ఎవరికి చెప్పకుండా వెళ్లిపోయింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. కాగా, 18వ తేదీన ఇంటికి తిరిగొచ్చిన యువతి.. అయితే ప్రేమించిన యువకుడు పెళ్లికి నిరాకరించడంతో మనస్థాపంతో ఆత్మహత్యకు పాల్పడింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# కోడలితో మామ వివాహేతర బంధం

## అడ్డొస్తున్నాడని కుమారుడి అంతం

**టీ మీడియా, డిసెంబర్ 22, కరీంనగర్ :**
జిల్లా రామడుగు మండలంలోని లక్ష్మీపూర్? గ్రామానికి చెందిన గాదె అంజయ్య అనుమానాస్పద మృతి కేసును పోలీసులు ఛేదించారు. వివాహేతర సంబంధానికి అడ్డు వస్తున్నాడనే కారణంతో కన్న తండ్రి, భార్య కలిసి ఈ దారుణానికి పాల్పడ్డారని పోలీసులు గుర్తించారు. ఈ దారుణానికి ఒడిగట్టిన ఐదుగురు నిందితులను పోలీసులు అరెస్ట్? చేసి రిమాండ్?కు తరలించారు. అంజయ్య భార్యతో కలిసి సుపారీ ఇచ్చి లచ్చన్న హత్య చేయించినట్లు విచారణలో తేలింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఉమ్మడి కరీంనగర్? జిల్లా లక్ష్మీపూర్? నివాసి గాదె లచ్చయ్య తన కోడలు శిరీషతో వివాహేతర సంబంధం కలిగి ఉన్నాడు. 2017లో ఉపాధి నిమిత్తం విదేశాలకు వెళ్లిన అంజయ్య, 2019లో తిరిగి వచ్చిన తర్వాత తండ్రి, భార్యల మధ్య ఉన్న సన్నిహిత్యాన్ని చూసి వారిని మందలించాడు. ప్రవర్తన మార్చుకోవాలని హెచ్చరించినా మార్పు రాకపోవడంతో బంధువులకు చెప్పాడు. కానీ వారు మాత్రం తమ బంధాన్ని అదే విధంగా కొనసాగించారు. ఈ క్రమంలో తమ వివాహేతర సంబంధానికి అంజయ్య అడ్డు వస్తున్నాడని భావించి లచ్చయ్య, శిరీషలు అతడిని అంతమొందించాలని పథకం వేశారు.మామా-కోడళ్లు మూడు నెలల కిందట మందు పెట్టి చంపాలని భావించినా పథకం ఫలించలేదు. నెల కిందట లచ్చయ్య తనకు తెలిసిన కొలిపాక రవిని సంప్రదించాడు. అంజయ్యను హత్య చేయాలని అతడికి వివరించాడు. రవి తనకు తెలిసిన ఉప్పరపల్లి కోటేశ్వర్?, మహ్మద్? అబ్రార్?తో రూ.3 లక్షలకు ఒప్పందం చేసుకున్నాడు. ఇందుకు అడ్వాన్స్?గా రూ.1.25 లక్షలు వారికి ఇచ్చాడు. ఈ క్రమంలో అంజయ్యతో కోటేశ్వర్?, అబ్రార్?లు స్నేహం పెంచుకున్నారు. అతనితో కలిసి మద్యం సేవించేవారు. అతడికి అనుమానం రాకుండా ఈ తంతు అంతా నడిపించేవారు. అయితే ఈ నెల 2న కోటేశ్వర్?, అబ్రార్?, రవిలు అంజయ్యను రామడుగు శివారులోని కాలువ వద్దకు తీసుకెళ్లి పూటుగా మద్యం తాగించారు. అతడు మత్తులోకి జారుకున్నాక గొంతు నులిమి చంపేశారు. సాక్ష్యాలు లేకుండా చేయడానికి చీకటి పడిన తర్వాత మృతదేహాన్ని కెనాల్?లోకి తోసేశారు.




**పోలీసుల విచారణలో అసలు నిజం**

ఆ తర్వాత అంజయ్య కనిపించడం లేదని అతని భార్య, తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నెల 5న మృతదేహాన్ని కాలువలో గుర్తించారు. ప్రమాదవశాత్తు పడిపోయి మరణించినట్లు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. పోలీసులు శిరీష, లచ్చయ్య ప్రవర్తనపై అనుమానంతో ఫోన్? కాల్స్?ను పరిశీలించారు. హత్య తర్వాత మిగిలిన రూ.1.75 లక్ష నగదును తీసుకోవడానికి నిందితులు లచ్చయ్య ఇంటికి రాగా, పోలీసులు వారిని పట్టుకున్నారు. పోలీసులు వారిని గట్టిగా విచారించగా నేరం ఒప్పుకున్నారు. నిందితులైన లచ్చయ్య, శిరీష, కోటేశ్వర్?, అబ్రార్?, రవిలను అరెస్టు చేసి జైలుకు పంపించారు. నిందితుల నుంచి పోలీసులు రూ.40 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు.గాదె అంజయ్య అనే వ్యక్తికి 36 ఏళ్లు. అతడు కనిపించడం లేదని కేసు నమోదైంది. రామడుగు మండలానికి చెందిన వ్యక్తిగా గుర్తించాం. ముందస్తుగా అతడు కనిపించడం లేదని ఎవరూ ఫిర్యాదు చేయలేదు. ఆ తర్వాత ఆ వ్యక్తిని గుర్తించిన తర్వాత కుటుంబసభ్యులు వచ్చి తమ వ్యక్తే అని చెప్పి కేసు పెట్టారు. కేసు విచారణలో భాగంగా కుటుంబ సభ్యుల మీద అనుమానం వచ్చింది. ఆ తర్వాత కుటుంబ సభ్యుల ఫోన్? కాల్స్? మీద నిఘా ఏర్పాటు చేశాం. ఆ ఫోన్?కాల్స్?లో రెండు, మూడు నెలల నుంచి ఇద్దరు, ముగ్గురు కొత్త వ్యక్తులు రెగ్యులర్?గా కాంటాక్ట్?లోకి రావడాన్ని గుర్తించాం. ఆ వ్యక్తుల లొకేషన్? వీరి ఇంటి వద్ద ఉందని తెలుస్తుంది. ఎందుకైనా మంచిదని విచారణ చేద్దామని వారి ఇంటికి వెళ్లాం.' అని కరీంనగర్ రూరల్ ఏసీపీ విజయ్? కుమార్ వెల్లడించారు.వారంతా ఒకే దగ్గర సమావేశం అయ్యారు. అక్కడ రామడుగు ఎస్సైని చూడగానే డౌట్? పడ్డారు. అక్కడి నుంచి పారిపోవడానికి సిద్ధమయ్యారు. వారిని పట్టుకొని విచారించగా అసలు విషయం బయటపడింది. గాదె అంజయ్య భార్యకు, అతడి తండ్రికి మధ్య వివాహేతర సంబంధం ఉంది. అంజయ్య 2017 నుంచి 2019 వరకు దుబాయికి వెళ్లాడు. అక్కడి నుంచి వచ్చిన తర్వాత వీరి విషయం కుమారుడికి తెలిసి తండ్రిని మందలించాడు. కుటుంబ సభ్యులకు చెప్పాడు. అయినా సరే వారి పద్ధతిలో మార్పు రాలేదు. ఈ క్రమంలో అంజయ్యను హంతమొందించాలని లచ్చయ్య, శిరీష భావించి చంపడానికి రకరకాల ప్రయత్నాలు చేశారు. చివరికి లచ్చయ్యకు స్నేహితుడైన రవిని సంప్రదించి కుమారుడుని చంపాలని సుపారీ ఇచ్చాడు. రూ.3 లక్షలకు మాట్లాడుకుని, ముందుగా అడ్వాన్స్?గా రూ.1.25 లక్షలు చెల్లించాడు. తనకు తెలిసిన వ్యక్తి ఉన్నాడని చెప్పి కోటేశ్వర్?ను పరిచయం చేశాడు. ఆ కొత్త నంబర్ కోటేశ్వర్?దే."
- విజయ్? కుమార్?, కరీంనగర్? రూరల్? ఏసీపీ

## నూతన సర్పంచులకు సన్మానం చేసిన టిఆర్ఎస్ నాయకులు

**టీ మీడియా, డిసెంబర్ 22, అమరచింత:**
వనపర్తి జిల్లా అమరచింత మండలంలోని మస్తిపురం గ్రామ సర్పంచ్ పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా మస్తిపురం గ్రామ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పాల్గొని వారిని శాలువతో సన్మానించి అనంతరం నూతన సర్పంచ్ సాంబశివుడు ఉపసర్పంచ్ నరసింహ ,వార్డ్ మెంబర్లకు శుభాకాంక్షలు తెలియజేసిన ఆత్మకూరు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఎస్ ఏ .రాజు ,అమరచింత బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రమేష్ ముదిరాజ్ ,ఉమ్మడి పాలమూరు జిల్లా బి ఆర్ ఎస్ వి మాజీ అధ్యక్షుడు నరేష్ రెడ్డి ,మాజీ వైస్ ఎంపీపీ బాల్ రెడ్డి ,వెంకటన్న ,ములిందా , వెంకటన్న తదితర నాయకులు పాల్గొన్నారు.



## సర్పంచ్‌గా సుంకరి మహేందర్ ప్రమాణ స్వీకారం

**టీ మీడియా,డిసెంబర్ 22,ముస్త్యాల:**
మంథని నియోజకవర్గంలోని ముస్త్యాల గ్రామంలో నూతన సర్పంచ్‌గా బీఆర్ఎస్ నాయకులు సుంకరి మహేందర్ సోమవారం అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులు, పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సుంకరి మహేందర్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి,మౌలిక సదుపాయాల మెరుగుదల,ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు.గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు పాలకవర్గ సభ్యులు,గ్రామ ప్రజల సహకారం అవసరమని ఆయన కోరారు.ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరైన బీఆర్ఎస్ నాయకులు,పాలకవర్గ సభ్యులు సర్పంచ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.



## కార్మికురాలికి సంఘం సభ్యుల చేయూత

**టీ మీడియా డిసెంబర్ 23 పెబ్బేరు :**
సోమవారంపెబ్బేరు మున్సిపాలిటీ నందు స్వీపర్ గా పనిచేస్తున్నటువంటి గాడి ముడి గోవిందమ్మ వారం రోజుల కిందట గుండెకు సంబంధించిన ఆపరేషన్ చేఇంచుకోవడం జరిగింది అందువలన అమేఆర్థిక ఇబ్బందులను దృష్టిలోపెట్టుకొని పెబ్బేరు మున్సిపల్ కార్మికుల తరఫునుండి పది వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగినది ఇందులో ప్రెసిడెంట్ ఆయుబ్ వైస్ ప్రెసిడెంట్ బక్కన్న బాలయ్య జనరల్ సెక్రెటరీ గంగన్న కోశాధికారి వి రాజు భగవంతు మరియు మునిసిపల్ యూనియన్ సభ్యులు అందరూ పాల్గొన్నారు.



## మండల కేంద్రంలో తొలి మహిళా సర్పంచ్‌గా మారం సునీత

**టీమీడియా,డిసెంబర్22,ఎండపల్లి**
నూతన మండలకేంద్రంగా ఏర్పడిన ఎండపల్లి గ్రామ పంచాయతీకి తొలి మహిళ సర్పంచ్‌గా మారం సునీత జెలందర్రెడ్డి ప్రమాణస్వీకారంచేశారు. ఉప సర్పంచ్‌గా దాసరి కళ్యాణి,వార్డు సభ్యులు కూడా నియమానుసారం ప్రమాణ స్వీకారంచేసి పాలకవర్గం కొలువుదీరింది. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ మారం సునీత రెడ్డి మాట్లాడుతూ... ఎన్నికల ప్రక్రియ నిన్నటి వరకు ముగిసిందని,ఇక నుండి పార్టీలకుఅతీతంగాపాలకవర్గం మరియు గ్రామస్తులు అందరూ ఒకే కుటుంబం వలే కలిసిమెలిసి గ్రామాభివృద్ధి కొరకుకృషిచేయాలని.గ్రామ ప్రజలకు అవసరమైన మౌలిక వసతులకల్పనకుఅత్యంతప్రాధాన్యతనిస్తాంఅనిగ్రామంలోని త్రాగునీరు,వీధి దీపాలు, కోతుల బెడద వంటి సమస్యలను వీలైనంత త్వరితగతినపరిష్కరించి, ఎండపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాంఅనిఆమెహామీఇచ్చారు.ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి గ్రామ పెద్దలు,వివిధ పార్టీల నాయకులు,కార్యకర్తలు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై,నూతనసర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు



# పల్నాడు జిల్లాలో దారుణం

• అన్నదమ్ముల దారుణహత్య

**టి మీడియా, డిసెంబర్ 22, పల్నాడు :** పల్నాడు జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. దీంతో అంతటా జంట హత్యల కలకలం రేగింది. దుర్గి మండలం అడిగొప్పలలో అన్న కొత్తా శ్రీరాంమూర్తి, తమ్ముడు కొత్తా హనుమంతు అనే ఇద్దరు అన్నదమ్ములను ప్రత్యర్థులు రాత్రి వేటకొడవళ్లతో నరికి అత్యంత కిరాతకంగా చంపారు. యాగంటి నరేష్ అనే వ్యక్తి గ్రామంలో హనుమంతుపై దాడి చేసి హత్య చేసినట్టుగా తెలుస్తుంది. అనంతరం నీలంపాటి అమ్మవారి గుడి దగ్గర వాటర్ ప్లాంట్??లో ఉన్న శ్రీరామ్మూర్తిపై కూడా కత్తులతో దాడి చేసి హతమార్చినట్టుగా సమాచారం. వ్యక్తిగత, కుటుంబపరమైన కారణాలతోనే ఈ హత్యలు జరిగాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మృతులిద్దరినీ తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులుగా గుర్తించారు. స్థానికుల సమాచారంతో ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుల కోసం గాలిస్తున్నారు.



**నిందితులు ఎంతటి వారైనా వదిలిపెట్టొద్దు**

ఈ జంట హత్యలపై పల్నాడు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పందించారు. జిల్లా ఎస్పీతో ఆయన మాట్లాడారు. నిందితులు ఎంతటి వారైనా వదిలిపెట్టవద్దని ఆదేశించారు. ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

**టీడీపీ కార్యకర్తలపై దాడి**

ఇదిలా ఉండగా మరోవైపు జిల్లాలోని సత్తెనపల్లి మండలం పాకాలపాడులో టీడీపీ కార్యకర్తలపై వైఎస్సార్సీపీ శ్రేణులు దాడికి పాల్పడ్డారు. జగన్ పుట్టినరోజు సందర్భంగా గ్రామంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. టీడీపీ కార్యకర్తలే ఫ్లెక్సీలు ధ్వంసం చేశారనే అనుమానంతో వైఎస్సార్సీపీ కార్యకర్తలు కర్రలతో దాడికి దిగారు. ఈ క్రమంలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో వారిని ఆస్పత్రికి తరలించారు.

**ధ్వంసం చేసింది వారే**

అసలు ఫ్లెక్సీలు ధ్వంసం చేసింది ఎవరని ఆరా తీయగా ఈ పని వైఎస్సార్సీపీకి చెందిన మరో వర్గం చేసినట్లుగా తేలింది. దీంతో వైఎస్సార్సీపీ శ్రేణులపై పోలీసులు చర్యలు తీసుకోవాలని టీటీడీ కార్యకర్తలు డిమాండ్ చేశారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై దాడికి దిగడం పట్ల సర్వత్రా విమర్శలకు దారి తీసింది.


**ఎప్పటి నుంచో హత్యారాజకీయాల ధోరణి**

గతంలోనూ పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం బోదలవీడు సమీపంలో గుండ్లపాడుకు చెందిన వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు ద్విచక్రవాహనంపై వెళ్తుండగా స్కార్పియోతో ఢీ కొట్టి హతమార్చారు. ఈ ఘటనలో ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. ఢీకొన్న స్కార్పియో వాహనం తెలుగుదేశం పార్టీ నేత వెంకట్రామయ్యదిగా గుర్తించారు. తెలుగుదేశం పార్టీలోని రెండు వర్గాల మధ్య కొన్నాళ్లుగా ఆధిపత్య పోరు కొనసాగిందని, వెంకట్రామయ్య వర్గం వైఎస్సార్సీపీ నుంచి టీడీపీలో చేరి. అనంతరం ఈ ఘటనకు పాల్పడ్డట్టు గతంలోనే పోలీసులు స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఈ జంట హత్యలపై ప్రభుత్వం సీరియస్ అయింది. ఈ దుర్ఘటన జరిగినప్పుడే హత్యా రాజకీయాలు ప్రోత్సహించేవారు ఎంతటివారైనా వదలబోమని తెలుగుదేశం పార్టీ నాయకులు స్పష్టం చేసిన విషయం విదితమే. పల్నాడు జిల్లాలో జరిగిన జంట హత్యల కేసులో పిన్నెల్లి సోదరులపై 302 సెక్షన్ కింద కేసు నమోదైటంది. ఈ కేసులో ఏ-1గా జవిశెట్టి శ్రీను, ఏ-2గా తోట వెంకట్రావు, ఏ-3గా తోట గురవయ్య, ఏ-4గా నాగరాజు, ఏ-5గా తోట వెంకటేశ్వర్లు, ఏ-6గా పిన్నెల్లి రామకృషా?రెడ్డి, ఏ-7గా పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి ఉన్నారు.

# తెలంగాణ మీడియా అక్రెడిటేషన్ జివో విడుదల

• డిజిటల్ మీడియా కి గుర్తింపు

**టి మీడియా,డిసెం బర్ 22,హైద్రాబాద్ బ్యూరో:** రాష్ట్రంలోని జర్నలిస్టులకు ఇచ్చే మీడియా అక్రెడిటేషన్ కార్డుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర?యం తీసుకుంది. 2016 నాటి పాత నిబంధనలను రద్దు చేస్తూ, 'తెలంగాణ మీడియా అక్రెడిటేషన్ రూల్స్-2025'ను ఖరారు చేస్తూ ప్రభుత్వం జీవో (జి ఓ 252) జారీ చేసింది.




**కొత్త నిబంధనల ముఖ్యాంశాలు:**

1. అక్రెడిటేషన్ కమిటీల కాలపరిమితి:

రాష్ట్ర స్థాయి , జిల్లా స్థాయి అక్రెడిటేషన్ కమిటీల పదవీ కాలం రెండేళ్లుగా నిర?యించారు. కొత్త కమిటీలు ఏర్పాటయ్యే వరకు పాతవే కొనసాగుతాయి.

2. అక్రెడిటేషన్ కార్డు, మీడియా కార్డు:

**అక్రెడిటేషన్ కార్డు:** ఇది ప్రభుత్వ సమాచారాన్ని సేకరించేందుకు రిపోర్టర్లకు గుర్తింపుగా ఉపయోగపడుతుంది.

**మీడియా కార్డు:** డెస్క్ జర్నలిస్టులకు ఇచ్చే ఈ కార్డులు కేవలం ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనం పొందేందుకు మాత్రమే పనికివస్తాయి.

**3. డిజిటల్ మీడియాకు తొలిసారి నిబంధనలు:**

డిజిటల్ న్యూస్ మీడియాకు అక్రెడిటేషన్ ఇవ్వాలంటే సదరు వెబ్‌సైట్‌కు గత ఆరు నెలల్లో నెలకు కనీసం 5 లక్షల మంది విజిటర్స్ ఉండాలి. రాష్ట్రవ్యాప్తంగా డిజిటల్ మీడియా కేటగిరీలో గరిష్టంగా 10 కార్డులు మాత్రమే ఇస్తారు.

4. ఎలిజిబిలిటీ క్రైటీరియా:

**న్యూస్ పేపర్లు:** కనీసం 2,000 ప్రతులు పంపిణీ అవుతున్న దినపత్రికలే అక్రెడిటేషన్‌కు అర్హులు. పి ఆర్ జి ఐ రిజిస్ట్రేషన్ తప్పనిసరి.

**ఎలక్ట్రానిక్ మీడియా:** శాటిలైట్ ఛానళ్లు 50% వార్తా కంటెంట్‌ను కలిగి ఉండాలి. లోకల్ కేబుల్ ఛానళ్లు రోజుకు కనీసం 3 బులెటిన్లు టెలికాస్ట్ చేయాలి.

**జర్నలిస్టుల అర్హత:** స్టేట్ లెవల్ అక్రెడిటేషన్ కోసం డిగ్రీ విద్యార్హత లేదా ఐదేళ్ల అనుభవం ఉండాలి. నియోజకవర్గ, మండల స్థాయి రిపోర్టర్లకు ఇంటర్మీడియట్ విద్యార్హత తప్పనిసరి.

5. ఫ్రీలాన్స్ %డ% వెటరన్ జర్నలిస్టులు:

15 ఏళ్ల అనుభవం ఉన్న ఫ్రీలాన్సర్లు, 30 ఏళ్ల అనుభవంతో పాటు 58 ఏళ్లు నిండిన వెటరన్ జర్నలిస్టులు కూడా కార్డులకు దరఖాస్తు చేసుకోవచ్చు.

**కమిటీల నిర్మాణం:**

రాష్ట్ర కమిటీ : మీడియా అకాడమీ చైర్మన్ చైర్మన్‌గా, ఐఅండ్‌పిఆర్ కమిషనర్ కో-చైర్మన్‌గా వ్యవహరిస్తారు. ఇందులో వివిధ జర్నలిస్ట్ యూనియన్ల ప్రతినిధులు, పీసీఐ సభ్యులు ఉంటారు.

జిల్లా కమిటీ (%ణహీూజ%): జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా, డీపీఆర్వో మెంబర్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు.

**నిబంధనల ఉల్లంఘన జరిగితే:**

అక్రెడిటేషన్ కార్డులను దుర్వినియోగం చేసినా, తప్పుడు సమాచారం ఇచ్చినా లేదా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినా కార్డులను రద్దు చేసే అధికారం ప్రభుత్వానికి ఉంటుంది. పోగొట్టుకున్న కార్డుల స్థానంలో డూప్లికేట్ కార్డు కోసం రూ.250 చెల్లించాల్సి ఉంటుంది.

## జీరో టికెట్ బదులు ఫ్రీ బస్ పాస్ కార్డు

• ఆర్టీసీ జేఏసీ హర్షం

**టి మీడియా, డిసెంబర్ 22, హైదరాబాద్ బ్యూరో :** మహాలక్ష్మీ పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు జీరో టికెట్ బదులు ఉచిత బస్ పాస్ కార్డు ఇవ్వాలని నిర?యించడం పట్ల ఆర్టీసీ జేఏసీ హర్షం వ్యక్తం చేసింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన ఆర్టీసీ సమీక్ష సమావేశంలో ఈ నిర?యం తీసుకోవడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపింది. మహాలక్ష్మీ పథకం అమలులో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో రద్దీ పెరగడంతో మహిళలకు జీరో టికెట్ జారీ చేసే సమయంలో కండక్టర్లు కొంత గందరగోళానికి గురవుతున్నారని.. పురుషులకు కూడా పొరపాటున జీరో టికెట్లు ఇస్తుండటంతో వారిని ఉద్యోగంలో నుంచి తీసేస్తున్నారని ఆర్టీసీ జేఏసీ తెలిపింది. ఈ క్రమంలోనే జీరో టికెట్ బదులు ఉచిత బస్ పాస్ కార్డు ఇవ్వాలని డిమాండ్ చేశామని గుర్తుచేసింది. దీనిపై ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యాల దృష్టికి జేఏసీ తీసుకెళ్లిందని తెలిపింది. మే 6న రవాణా శాఖ మంత్రితో జరిగిన సమావేశంలోనూ దీని గురించి ప్రస్తావిస్తే సానుకూలంగా స్పందించారని చెప్పింది. ఈ క్రమంలోనే భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో జరిగిన ఆర్టీసీ సమీక్షా సమావేశంలో ఉచిత బస్ పాస్ కార్డు ఇవ్వాలని నిర?యించడం పట్ల హర్షం వ్యక్తం చేసింది.



## శానబండ సర్పంచ్‌గా గాధం భాస్కర్ ప్రమాణ స్వీకారం

**టీ మీడియా,డిసెంబర్ 22,ఎండపల్లి:** శానబండ గ్రామనూతనంగా ఎన్నికైన శానబండ గ్రామసర్పంచ్‌గా గాధం భాస్కర్ సోమవారం లాంఛనంగా ప్రమాణ స్వీకారం చేశారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన ప్రమాణస్వీకారంఅనంతరం సర్పంచ్ గాధంభాస్కర్ మాట్లాడుతూ... గ్రామ ప్రజల ఆశీస్సులతో ఈ పదవిని చేపట్టడం సంతోషంగా ఉందని తెలిపారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పన,పారిశుద్ధ్యం, తాగునీటి సమస్య పరిష్కారం తదితర అంశాలపై తొలి ప్రాధాన్యత ఇస్తానని ప్రకటించారు.గ్రామాభివృద్ధికి సహకరించాలని ఆయన గ్రామ ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు హాజరై నూతన సర్పంచ్‌కు వార్డ్ మెంబెర్ లకు ఉప సర్పంచ్ కు శుభాకాంక్షలు తెలిపారు.



## ఆగి ఉన్న వ్యాన్‌ను ఢీకొట్టిన లారీ..

• ముగ్గురు కూలీలు దుర్మరణం


**టి మీడియా, డిసెంబర్ 22, మంచిర్యాల:** జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. జైపూర్ మండలం ఇందారం దగ్గర ఈ సంఘటన చోటు చేసుకుంది. ఆగి ఉన్న బొలేరో వాహనాన్ని వెనక నుంచి వేగంగా వచ్చిన లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా, మరో 11 మందికి గాయపడ్డారు. క్షతగాత్రులను హుటాహుటీన ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వారిలో పలువురు పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. బొలొరో డ్రైవర్ కాలకృత్యాల కోసం రోడ్డు ప్రక్కన వాహనాన్ని ఆపడంతో వెనక నుండి బలంగా ఢికొట్టింది లారీ. ఇంతలోనే ఘోరం జరిగిపోయింది. ప్రమాదానికి సంబంధించిన స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. అయితే మృతులు మహారాష్ట్రకు చెందిన కూలీలుగా గుర్తించారు పోలీసులు. మహారాష్ట్ర నుంచి 23 మంది కూలీలతో బొలొరో వాహనంలో కరీంనగర్‌కు వెళుతుండగా ఈ ఘటన జరిగిందని పోలీసులు తెలిపారు. గాయపడ్డవారిని ఆసుపత్రికి తరలించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## పేకాట శిబిరంపై పోలీసుల దాడి, పలువురు అరెస్ట్

• మంథని ఎస్ఐ డేగ రమేష్

**టి మీడియా, డిసెంబర్ 22, మంథని:** మంథని మండలంలోని ఎక్లాస్పూర్ సమీపంలో గాడిదల గండిగుట్ట లో పేకాట శిబిరంపై దాడి చేసి పలువుర్ని అరెస్ట్ చేసినట్లు మంథని ఎస్ఐ డేగా రమేష్ తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం ఆదివారం రాత్రి అందిన సమాచారం మేరకు ఆ ప్రాంతంలో 11 మంది కలిసి మూడు ముక్కలాట ఆడుతున్నారని, సిబ్బందితోనే అక్కడికి వెళ్ళగా ఎనిమిది మంది పారిపోయారని, ముగ్గురిని విచారించగా మొత్తం 11 మంది మూడు పత్తాలాట ఆడుతున్నట్లు తెలిపారని, మంథని కి చెందిన అన్నం శ్రీనివాస్, ఎనగందుల శేఖర్ కాకర్లపల్లి, మాదాడి రాజిరెడ్డి సూరయ్య పల్లి, మాచర్ల కుమార్ మంథని, నానువాళ్ళ నారాయణరెడ్డి ఎక్లాస్ పూర్, గడ్డం రమేష్ మంథని, బూడిద రాజయ్య మంథని, తీగల రాయనర్సు కాకర్లపల్లి, బొజ్జ రమేష్ కాకర్లపల్లి, గుత్తికొండ సరోత్తమ్ వరంగల్ జిల్లా, జింజర్ల సమ్మయ్య గంగాపురిలపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఘటనా స్థలంలో మూడు ఫోన్లు, రూ. 25 వేల రూపాయలు, 52 ప్లేయింగ్ కార్స్, మూడు బైక్స్ స్వాధీనం చేసుకున్నామని, వారిపై కేసు నమోదు చేశామని అన్నారు.




## శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు బాంబు బెదిరింపు

**టి మీడియా, డిసెంబర్ 22, హైదరాబాద్ బ్యూరో :** రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి మరోసారి బాంబు బెదిరింపు ఈమెయిల్ వచ్చింది. నెదర్లాండ్స్ నుండి హైదరాబాద్ వస్తున్న విమానంలో బాంబు పెట్టినట్లు ఆ ఈమెయిల్‌లో పేర్కొన్నారు. విమానం ఆర్‌జీఐఏలో సురక్షితంగా ల్యాండ్ అయిన తర్వాత, సిబ్బంది సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ సిబ్బంది సహాయంతో ప్రయాణికులను సురక్షిత ప్రాంతానికి తరలించారు. ఆ తర్వాత బాంబు నిర్వీర్య బృందంతో తనిఖీలు నిర్వహించారు. గత కొన్ని వారాలుగా ఆర్‌జిఐఏకు వరుసగా బాంబు బెదిరింపు ఈమెయిళ్లు వస్తుండటంతో సిబ్బంది, భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉన్నారు.

# సీసీ కెమెరాలు పని చేయాల్సిందే

• పోలీస్ స్టేషన్లలో ఏర్పాటుకు సుప్రీంకోర్టు ఆదేశాలు

**టి మీడియా, డిసెంబర్ 22, ఢిల్లీ బ్యూరో :** పోలీస్? స్టేషన్?లలో లాకప్? డెత్? కేసులు, ఒక పోలీస్ అనధికారంగా తనపై చేయి చేసుకున్నాడని మరో వ్యక్తి, దుస్తులను విప్పించి నగ్నంగా తనను కూర్చోబెట్టారని ఒక యువతి ఉన్నతాధికారులకు, కోర్టుల్లో ఇటీవల ఫిర్యాదు చేశారు. తీరా ఆయా పోలీస్? స్టేషన్లకు వెళ్లి చూస్తే అక్కడ సీసీ కెమెరాలు లేవు. దీనిపై కోర్టులు ఎన్నిసార్లు చెప్పి ఆగ్రహించినా, కొన్ని పోలీస్? స్టేషన్లలో మాత్రం తీరు మారినట్టు కనిపించడం లేదు. ఫైనల్?గా ఇప్పుడు ఉన్నతాధికారులే రంగంలోకి దిగి, క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తున్నారు.తెలంగాణలో 392 గ్రామీణ, 350 పట్టణ, 162 ఇతరాలతో కలిపితే మొత్తం 904 పోలీస్? స్టేషన్లు ఉన్నాయి. వీటన్నింటిలో కీలకమైన ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. కానీ అవసరమైన చాలా సందరాల్లో మాత్రం అవి పని చేయడం లేదని తెలుస్తోంది. స్టేషన్లలో నడిచే రకరకాల వ్యవహారాలు బయట పడతాయనే ఉద్దేశంతోనే వాటిని పని చేయకుండా చేస్తున్నారనే విమర్శలు సైతం వెల్లువెత్తున్నాయి. ఎందుకంటే ఏ స్టేషన్?కు వెళ్లినా అక్కడ సీసీ కెమెరా ఉంటుంది. కానీ అది పని చేయని స్థితిలో ఉంటుంది. బాధితుడికి న్యాయం చేయాల్సిన పోలీస్? స్టేషన్?లోనే ఇలా ఉంటే ఎలా అనే ప్రశ్నలు వస్తున్నాయి.అందుకే న్యాయస్థానాలు ఈ విషయంలో చాలాసార్లు సీరియస్? కావడంతో మళ్లీ అలాంటి పరిస్థితి తలెత్తకుండా ఉండేందుకు ఉన్నతాధికారులు నడుం బిగించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని స్టేషన్లలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలన్నీ తప్పనిసరిగా పని చేసేలా చూడాలని స్పష్టమైన ఆదేశాలను జారీ చేశారు. వీటిని నిరంతరం పర్యవేక్షించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రకటించి చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం.కోర్టు ఆదేశాలతో : 2020లో సుప్రీంకోర్టు కీలక తీర్పును వెలువరించింది. స్టేషన్?కు వచ్చే వారితో పోలీసులు అమర్యాదకరంగా మాట్లాడుతున్నారని, అక్రమంగా నిర్బంధించి చిత్రహింసలు పెడుతున్నారన్న ఆరోపణల నేపథ్యంలో దేశవ్యాప్తంగా అన్ని పోలీస్? స్టేషన్లలో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అయితే చాలా రాష్ట్రాలు ఈ విషయంలో నిర్లక్ష్యం చూపుతున్నాయి. సాంకేతిక పరిజ్ఞానం వాడకంలో ముందున్న తెలంగాణది కూడా ఇంచుమించు అదే పరిస్థితి. పోలీస్? స్టేషన్లలో కెమెరాలు ఏర్పాటు చేసినా, అవి అవసరం అయినప్పుడు పని చేయని పరిస్థితి నెలకొంది. న్యాయస్థానాలు పదే పదే పోలీస్?స్టేషన్లకు మొట్టికాయలు వేస్తుండటంతో ఉన్నతాధికారులు ఆచరణలోకి దిగారు.




**గతంలో జరిగిన కొన్ని సంఘటనలు**

2021 జులై నెలలో రాచకొండ కమిషనరేట్? పరిధిలోని అడ్డగూడూరు పోలీస్? స్టేషన్?లో మరియమ్మ అనే మహిళ లాకప్?డెత్? రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. సీసీ కెమెరాలు పరిశీలించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. తీరా అవి పని చేయకపోవడంతో కోర్టు తీవ్రంగా పరిగణించిన విషయం తెలిసిందే.2022లో సైబరాబాద్? పోలీస్ కమిషనరేట్? పరిధిలోని షాద్?నగర్? పోలీస్? స్టేషన్?లో దళిత యువతి దుస్తులు విప్పించారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో మరోమారు సీసీ కెమెరాల బండారం బయటపడింది. అక్కడా కెమెరాలు పని చేయలేదన్న విషయం తెలిసింది.2023లో నాగర్?కర్నూల్? జిల్లా తిమ్మాజీపేట పోలీస్?స్టేషన్?లో పని చేస్తున్న ఎస్సై తనను కొట్టాడని, దీనిపై ఫిర్యాదు చేసేందుకు ప్రయత్నిస్తే అధికారులు కూడా పట్టించుకోలేదని ఒక వ్యక్తి హైకోర్టును ఆశ్రయించారు. న్యాయస్థానం ఆదేశాలతో సీసీ కెమెరాలు పరిశీలిస్తే, పాత సమస్యే మళ్లీ రిపీట్? అయింది.సీసీ కెమెరాల ఏర్పాటు ముఖ్యం : ఎక్కడైనా, ఏ సమయంలోనైనా నిఘా పెట్టేందుకు సీసీ కెమెరాలు అనువైనవిగా ఉంటాయి. ఈ నిఘా నేత్రాల సాయంతో నేరస్థులు వేగంగా దొరుకుతారు. ఈ క్రమంలోనే వాణిజ్య సముదాయాలు, ఇళ్లు, బహిరంగ ప్రదేశాలు, ట్రాఫిక్? కూడళ్లు, పార్కింగ్? ఏరియాలు వంటి ప్రదేశాల్లో నిఘా నేత్రాలను విరివిగా ఏర్పాటు చేసుకుంటున్నారు. ఇవి నేరాలకు పాల్పడే వారిని సత్వరం గుర్తించి, వారిని కటకటాల పాలు చేసేలా సాయపడతాయి.

## ప్రాజెక్టులను పడవ్ పెట్టారు

**మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**

**టీ మీడియా ,డిసెంబర్ 22 ,ఆత్మకూరు:** వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో ఆత్మకూరు మండలం మాజీ అధ్యక్షుడు రవి యాదవ్ ఇంట్లో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూకృష్ణ నది ప్రవహించేదే ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా, సరైన సమయంలో ప్రాజెక్ట్ లు కట్టకపోవడం వల్లే పాలమూరు జిల్లా కు ఈ దుస్థితి ఏర్పడిందని నిజాం కాలంలో ఉన్నటువంటి ప్రాజెక్టు లను ఉమ్మడి ఏపీ లో రద్దు చేశారు. బచావత్ ట్రిబ్యునల్ ద్వారా జూరాల కు నీటి కేటాయింపు జరిగిందనిఆరున్నర టీఎంసి లు మాత్రమే జూరాలలో ఉన్నాయని, లక్ష పదివేల ఎకరాలకు నీళ్లు ఇవ్వడానికి ముప్పై మూడు ఏళ్ళు పట్టింది. పూర్తిస్థాయి నీళ్లు నింపకుండా గేట్ లు తెరిచి పెట్టేవాళ్ళు, కర్ణాటక రాష్ట్రంలో పరిహారం ఇవ్వకుండా నాలుగేళ్లు ఆపారని తొమ్మిది టీ ఏం సి లు వాడుకోలేని దుస్థితి లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. యాసంగికి క్రాప్ హాలీడే ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. జూరాల కింద సొంత ఆయకట్టుకు నీళ్లు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడింది. ఇంత భారీ వర్షాలు కురిసిన సాగునీళ్లు వాడుకోవడం లో అవగాహన లేదని కాంగ్రెస్ మంత్రులు బుద్ధి లేని మాటలు, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ కు రోజుకి అవసరమైన నీళ్ళు రెండు టీ ఏం సి లు జూరాల ను భారీ ఎత్తిపోతల కు రిసోర్స్ గా వాడలేమనిచాలాసార్లు చెప్పినం అయినా అర్థం కావట్లేదు.శ్రీశైలం లో అట్టడుగున నీళ్ళు వాడుకునే విధంగా ఏపీ ప్రాజెక్టు లు నిర్మాణం చేపట్టింది. మనం అక్కడి నుండి నీళ్ళు తీసుకుంటాం అంటే వద్దు అంటారు. పాలమూరు ప్రాజెక్టు కోసం 27,100 ఎకరాలు భూసేకరణ చేశాం, రెండేళ్ల నుండి ప్రాజెక్టు పనులు పడావు పెట్టారు.మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూపాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ గురించి కేసీఆర్ క్లుప్తంగా వివరించారు. సీఎం,మంత్రులకు జ్ఞానోదయం అవుతుందని అనుకున్నాం.పాలమూరు బిడ్డ అని ఎన్నికల్లో 12 సీట్లు గెలిచారు. రెండేళ్ల కాలంలో పాలమూరు కి ఒరిగింది ఏమీ లేదని, రెండేళ్ల కాలం వృధా చేశారు..కరివెన వరకు నీళ్లు వచ్చేవి నీళ్ళు ఇద్దామనే చిత్తశుద్ధి లేదు.

ఎందుకు ప్రాజెక్టు ఆపారు అనే దానికి సమాధానం లేదు. జూరాల ఆయకట్టుకు ఇబ్బంది లేకుండా కేసీఆర్ డిజైన్ చేశారు.కోయిల్ సాగర్ నిండు కుండలా ఉండేందుకు కరివెన కాలువ సైజ్ పెంచారు. కొడంగల్ కి పైప్ లైన్ ద్వారా నీళ్ళు తీసుకొని పోతాం అంటే ఊరుకునేది లేదని మా నీళ్ళు తీసుకుపోతే నర్వ, ఆత్మకూరు,అమరచింత ఎడారి గా మారుతుందనిపరిహారం విషయంలో కూడా మా ప్రజలకు ప్రభుత్వం అన్యాయం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల నాయకులు బంగారు శీను రవి యాదవ్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాయత్రి, వామన్ గౌడ్ విష్ణువర్ధన్ రెడ్డి నరేష్ రెడ్డి రమేష్ అజయ్ మాసన్న తదితరులు పాల్గొన్నారు





## సర్పంచ్‌గా దార రాజ్ కుమార్ ప్రమాణ స్వీకారం

**టీ మీడియా,డిసెంబర్ 22,ధర్మారం:** బొమ్మారెడ్డి పల్లి గ్రామపంచాయతీ నూతన సర్పంచ్‌గా దార రాజ్ కుమార్ సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు.ప్రమాణ స్వీకారం అనంతరం, ఆయన తన మొదటివిధిగాగ్రామాభివృద్ధికి కృషి చేస్తానని, ప్రతి ఒక్కరి సహకారంతో బొమ్మారెడ్డిపల్లిగ్రామాన్ని ఆదర్శగ్రామంగా తీర్చిదిద్దు తానని ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో,రాజ్ కుమార్ మాట్లాడుతూ,ఎన్నికల్లోతన విజయం గ్రామప్రజల ఆశీర్వాదమేనని, అందరిభాగస్వామ్యంతో గ్రామంలో నెలకొన్న సమస్యలనుపరిష్కరిస్తానని తెలిపారు.ముఖ్యంగా మౌలిక వసతులకల్పన,పారిశుద్ధ్యం,తాగునీటి సరఫరా వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వార్డు సభ్యులు, గ్రామంలోని ముఖ్య నాయకులు గ్రామ ప్రజలుపెద్దసంఖ్యలోపాల్గొన్నారు. నూతన సర్పంచ్‌కు ఉప సర్పంచ్,వార్డ్ మెంబెర్ లకుగ్రామస్థులుశుభాకాంక్షలు తెలియజేశారు.

## కొత్తపేట సర్పంచ్ ప్రమాణ స్వీకారం

**ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలి - మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**టీ మీడియా,డిసెంబర్22, ఎండపెల్లి:** మండలంలోని కొత్తపేట గ్రామంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ జిరెడ్డి మహేందర్ రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది.ఈకార్యక్రమానికి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నూతన సర్పంచ్ జిరెడ్డి మహేందర్ రెడ్డికి హృదయపూర్వకశుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలు మీపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా పారదర్శకంగా, బాధ్యతాయుతంగా పాలన సాగించాలని ఆయన సూచించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో గ్రామాల సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకెళ్తోందని స్పష్టం చేశారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన నిధులు,పథకాలను ప్రభుత్వంద్వారాసమకూర్చి,ముఖ్యంగా త్రాగునీరు, విద్యుత్,రహదారులు, పారిశుధ్యం,డ్రైనేజీ, వీధిదీపాలు వంటి మౌలిక సదుపాయాల కల్పన అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమపథకాలుగ్రామస్థులందరికీ అందేలా చూడాలని సర్పంచ్‌కు మంత్రి సూచించారు. అలాగే,గ్రామంలోని యువత,మహిళలు, రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని స్వావలంబన దిశగా ముందుకు సాగాలని కోరారు.కొత్తపేట గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రజాప్రతినిధులు,అధికారులు,గ్రామ ప్రజలు సమిష్టిగా కృషి చేయాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు,మండల అధికారులు,తహసీల్దార్ ఎడ్ల అనిల్ కుమార్, ఎంపీడీఓ కృపాకర్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ అన్వేష్, పోలీస్ సిబ్బంది గ్రామపెద్దలు,యువకులు,మహిళలుపెద్దసంఖ్యలోపాల్గొన్నారు.గ్రామస్తులు నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.





## శానబండ సర్పంచ్‌గా గాధం భాస్కర్ ప్రమాణ స్వీకారం!

**టీ మీడియా,డిసెంబర్ 22,ఎండపల్లి:** శానబండ గ్రామనూతనంగా ఎన్నికైన శానబండ గ్రామసర్పంచ్‌గా గాధం భాస్కర్ సోమవారం లాంఛనంగా ప్రమాణ స్వీకారం చేశారు.స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగినప్రమాణస్వీకారంఅనంతరం సర్పంచ్ గాధంభాస్కర్ మాట్లాడుతూ,గ్రామ ప్రజల ఆశీస్సులతో ఈ పదవిని చేపట్టడం సంతోషంగా ఉందని తెలిపారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పన,పారిశుద్ధ్యం, తాగునీటి సమస్య పరిష్కారం తదితర అంశాలపై తొలి ప్రాధాన్యత ఇస్తానని ప్రకటించారు.గ్రామాభివృద్ధికి సహకరించాలని ఆయన గ్రామ ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు హాజరై నూతన సర్పంచ్‌కు వార్డ్ మెంబెర్ లకు ఉప సర్పంచ్ కు శుభాకాంక్షలు తెలిపారు.